RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 11 పేజీలు: 08 బుధవారం 25 జూన్ 2025

# కేసీఆర్ కు సీఎం రేవంత్ సవాల్

**తెలంగాణలో వ్యవసాయం పండుగ**

**శకుని మామ, శనీశ్వరుడైన అల్లుడు**

**గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ కు కేసీఆర్ వస్తారా?**



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుంచి పండుగ అనే స్థితికి తీసుకొచ్చామని అన్నారు. తాము రైతులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత రైతులే అని స్పష్టం చేశారు. అందుకే ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.20,600 కోట్లతో రుణమాఫీ చేశామని చెప్పారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని కేసీఆర్ చెప్పారు.. కానీ మేము వరి వేసే రైతులను ప్రోత్సహించడంతో పాటు సన్నాలకు బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. 70 లక్షల కుటుంబాలకు రైతు భరోసా పథకం వర్తింపజేసినట్లు వెల్లడించారు. 9 రోజుల్లోనే రైతుభరోసా నగదు బదిలీ చేశామని అన్నారు.ఇప్పుడు తాము నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే.. కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి శకుని మామ(కేసీఆర్), శనీశ్వరుడైన అల్లుడు(హరీష్ రావు) తమను ప్రశ్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.కేసీఆర్ కుట్రలతోనే తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు. సీమాంధ్ర పాలకులతో కలిసి తెలంగాణను ఎడారి చేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాను ఏనాడూ రాజీపడబోనని స్పష్టం చేశారు. చంద్రబాబుతో ఉండాలనుకుంటే ఇంకా టీడీపీలోనే ఉండేవాడిని.. తెలంగాణ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వచ్చానని చెప్పారు. తెలంగాణ కోసం ఎవరినైనా ప్రశ్నిస్తానని అన్నారు. గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ పెడితే కేసీఆర్ వస్తారా? అని ప్రశ్నించారు.ప్రజా పాలనలో అందరూ భద్రంగా ఉండాలని చూస్తున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలన.. 18 నెలల మా పాలనపై ఎక్కడికక్కడ చర్చ పెట్టండి అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.



# మహారాష్ట్ర ఎన్నికల్లో ఓట్ల చోరీ

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెరిఫైడ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్త్తున్నట్టు చెప్పారు.

# గెలిచే దమ్ము లేక ఫోన్ ట్యాపింగ్



ప్రజా గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన నడుస్తోందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు నిబంధనలు అతిక్రమించి కేసీఆర్ కోసం పనిచేశారని మండిపడ్డారు. కసీఆర్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లోని ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు.ఎన్నికల్లో గెలిచే దమ్ములేకే కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంపై రేవంత్ ప్రభుత్వం విచారణ కమిటీ వేసింది కానీ దర్యాప్తు వేగంగా జరగడం లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.



# తెలంగాణకు ఐఏఎస్ ఆమ్రపాలి

ప్రజా గొంతుక డెస్క్ ఐఏఎస్ అధికారి ఆమ్రపాలికి క్యాట్ శుభవార్త చెప్పింది. ఏపీ నుంచి తిరిగి మళ్లీ తెలంగాణకు కేటాయించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.



# వామపక్ష పార్టీలు కలిసి రావాలి

ప్రజా గొంతుక డెస్క్ బీసీ బిల్లు ఆమోదానికి ఎంత ఆలస్యమైతే బీసీలకు అంత అన్యాయం జరుగుతుంది.. తమతో కలిసొచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.. ఐక్య ఉద్యమాలకు కలిసిరావాలి' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు.నాలుగు విడతల రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా? అని ప్రశ్నిస్తున్నారు. విజయోత్సవాలు చేయడం కాదు.. రైతులకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి 12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని ధ్వజమెత్తారు.''గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే అని మండిపడ్డారు.



# రైల్వే టికెట్ ఛార్జీల పెంపు



ప్రజా గొంతుక డెస్క్ భారతీయ రైల్వే జులై 1,2025 నుంచి కొత్త ఛార్జీల టారిఫ్‌ను అమలు చేయబోతోంది. ఈ మార్పు సాధారణ ప్రయాణికులతో పాటు సుదూర ప్రయాణం చేసే ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతుంది

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 25 జూన్ 2025

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన సుర్వినరసింహా గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంగళ వారం రోజున కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54000 రూపాయలు పొట్ట చంద్రశేఖర్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు మాధనీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

– ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు  ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

# జమ్మికుంట పీఎస్ లో సోలార్ సీసీ కెమెరాలు ప్రారంభించిన కరీంనగర్ సీపీ గౌస్ అలం...

ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్




పోలీసుల పని తీరు మరింత సమర్ధవంతంగా ఉండేలా టెక్నాలజీ వినియోగం పెరుగుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో సోలార్ సిస్టం ద్వారా పనిచేసే సీసీ కెమెరాలు హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ అదుపులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పోలీసు స్టేషన్లలో స్మార్ట్ టెక్నాలజీ వినియోగం అభినందనీయం. విద్యుత్ కోతలైనా పని ఆగకుండా, నిరంతరం పర్యవేక్షణ కోసం సోలార్ సిస్టం ద్వారా పనిచేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిదని అన్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాదవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల ఆర్థిక చేయూతనిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి

-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎంఎల్ఏ కార్యాలయంలో రూ.10 లక్షల విలువైన 26 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేతనిరుపేదలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సుమారు 10 లక్షల రూపాయల విలువగల 26 చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ "ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆర్థిక చేయూతనిస్తూ అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదను ఆదుకునేలా ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది" అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, వీరంశెట్టి, లక్ష్మణ్, పాపులు గౌడ్, విఘ్నేష్, మనోజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివాహ వార్షకోత్సవవేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌరవ తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క ప్రధాన అనుచరులు సూరం శెట్టి కిషోర్ సునీత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించిన మధిర మండల కాంగ్రెస్ మిత్రమండలి మండలి దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ మండల సారధిగా వివాదరహితుడిగా సౌమ్యుడుగా బట్టి విక్రమార్క ఆలోచన విధానంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తూ నేడు వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి దంపతులకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా పెళ్లిరోజు వేడుకను నిర్వహించారు ఈ సందర్భంగా వారి అన్నగారైన సూరంశెట్టి ప్రదీప్ కుమార్ కృష్ణవేణి దంపతులకు కూడా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి షోరూం శెట్టి నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు శివాలయం కమిటీ మాజీ చైర్మన్ పార్టీబండ్ల సత్యంబాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీల అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య సేవా దళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాసరావు పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ నిదానపురం గ్రామ శాఖ అధ్యక్షులు గుండ వీరారెడ్డి సైదల్లిపురం గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లూరు కమలాకర్ సిద్ధినేనిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సూరం శెట్టి రాము బోల్లెద్దు రాజేంద్ర సోషల్ మీడియా కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్ మైలవరపు చక్రి దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలలో ఉండే విద్యార్థులకు అంబులెన్స్ పెట్టండి...

– ఆరోగ్యపరమైన పరిస్థితులకు అంబులెన్స్ విద్యార్థులకు ఉండాల్సిందే అంటున్నారు తల్లిదండ్రులు,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 24( ప్రజా గొంతుక):

తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో ఆరోగ్య పరిస్థితుల పైన ప్రతి పాఠశాలకు ఒక అంబులెన్స్ పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులుఅంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఊరి చివరలో ఉండడం వలన రాత్రిపూట సమయంలో విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులు నిమిత్య వానాకాల సమయంలో కావచ్చు ఇతరత్రా సమయ పాలనలో కావచ్చు జాగ్రత్త ఉండడానికి అంబులెన్స్ ఉండాల్సిందే అంటున్నారు. తదుపరి 108 సమయానికి రాకపోవడంతో జాగ్రత్త కోసం అంబులెన్స్ పెట్టాలంటు న్నారు. వారి స్థానిక నుండ సు దూరం విద్యార్థులకు సీట్లు రావడం వలన తల్లిదండ్రులు సరైన సమయానికి రాలేని స్థితిలో ఉన్నప్పుడు.. ఈ అంబులెన్స్ ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. విద్యార్థులు రాత్రిపూట సమయంలో బాత్రూం కి వెళ్లవలసి వచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త కోసం అంబులెన్సులు ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. అనుకోని సంఘటనలు జరిగిన ప్పుడు తొందరగా వెళ్లడానికి పనిచేస్తుంది అని విద్యార్థుల తల్లిదండ్రులు అంబులెసులు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.






# పట్టించుకునే నాధుడు ఎవరు?

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మదిర మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ నందు అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు తవ్విన గుంటలు ప్రమాదకరంగా మారాయి. నడిరోడ్డుపై గుంటలు త్రవ్వి 15 రోజులు గడుస్తున్నప్పటికీ పనులు నత్త నడక నడుస్తున్నాయి. ఈ క్రమంలో తవ్విన గుంటలు వల్ల త్రాగునీటి పంపు లైన్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. డ్రైనేజీ మూసుకుపోయింది. ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు ద్విచక్ర వాహనదారులు జారి పడిపోతున్నారు. గుంటలు తవ్విన కాంట్రాక్టర్ జాగ్రత్తగా పోల్చడంలో తీవ్ర జాప్యం వల్ల ఇంట్లో నుండి బయటకు రావడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తీసిన మట్టి కొన్ని ఇండ్ల ముందు పెద్ద ఎత్తున కుప్పలు పోయడం వల్ల ఇంట్లో నుండి మనుషులు బయటికి రావడానికి అవకాశం లేకుండా పోయింది. ద్విచక్ర వాహనాలు మనుషులు రాకపోకులకు అవకాశం లేకుండా పోయింది. తాగునీటి కొరకు ఏర్పాటు చేసిన లైన్లు కనెక్షన్లు తెగిపోవడం వల్ల నీళ్లు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరుగు నీరు బయటకు వెళ్లక ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల పైపులైను వేసిన తర్వాత సక్రమమైన పద్ధతిలో గుంటలు పూడ్చని కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ శూన్యం అయ్యింది. అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ మా వైపు కన్నెత్తి చూడడం లేదని బంజారా కాలనీ ప్రజలు వాపోతున్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని బంజారా కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పైప్ లైన్ నిర్మాణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.






# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

వ్యవసాయ శాఖ వారిచే ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు మల్లవరం గ్రామం మల్లవరం క్లస్టర్ మధిర మండలం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఏడిఏ ఎస్ విజయ్ చంద్ర (మధిర) మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని పంటకు మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు వర్మీ కంపోస్ట్ గోమూత్రం పుల్లటి మజ్జిగ బ్రహ్మాస్త్రం ద్రవ జీవామృతం ఆధారిత శీఘ్రకరకాలు వాడాలని చెప్పినారు. మండల వ్యవసాయ అధికారి కె. సాయిదీక్షిత్ మాట్లాడుతూ వరి పంట కాకుండా కూరగాయల పంటలను పండించే రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ ఓ రఘు, వేణు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# పేదోడి సొంతింటి కల సాకారం.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలోనే నిరుపేదలకు న్యాయం.ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి భూమి పూజ మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామం హరిజన వాడలో స్థానిక ఎమ్మెల్యే టీ.డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల నూతన ఇంటి నిర్మాణం కొరకు ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటికల నెరవేరాలి అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలనుండి రాష్ట్రాన్ని పరిపాలించిన నిరుపేద కుటుంబాలకు ఉండడానికి ఇండ్లు ఇవ్వలేదని హెద్దెవా చేశారు. బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు గురించి అలోచించి, అభివృద్ధి పరిచే ప్రభుత్వం అంటేనే అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లెల పెంటయ్య,మాజీ వార్డ్ నెంబర్ గుండ బాలకృష్ణయ్య,జిల్లెల్ల చంద్రయ్య,పంచాయతీ కరోబార్ యాదయ్య,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ లో భద్రాచల తలంబ్రాల పంపిణి

తెలుగు రాష్ట్రాల్లో భద్రాచల తలంబ్రాలు పంపిణి శ్రీకారం

ప్రజా గొంతుక గజ్వేల్

భద్రాచల రామయ్య తలంబ్రాల ఉచిత పంపిణి కార్యక్రమం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా తలంబ్రాల పంపిణి జరుగుతుంది. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ లోని పాలకొల్లు, భీమవరం, రాజమండ్రి, నర్సాపురం ప్రాంతాలలో తలంబ్రాల పంపిణి రామకోటి సంస్థ సభ్యులు సురేష్ శెట్టి ఆధ్వర్యంలో భక్తులకు పంపిణి చేశారు. తలంబ్రాలు మాకు అందడం మా అదృష్టం అని ఆంధ్ర భక్తులు కొనియాడారు.



# మాతృ భూమికి సేవచేయడం గొప్ప అదృష్టం

జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామాగౌడ్

ప్రజాగొంతుక /పాపన్నపేటజూన్ 24

మాతృభూమికి సేవ చేయడం నిజంగా ఒక గొప్ప అదృష్టం, ఎంతో గర్వకారణమని మెదక్ జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు శంభుని రామాగౌడ్ పేర్కొన్నారు. పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన చెన్న గురుచరణ్ గత 14 సంవత్సరాలుగా భారత ఆర్మీలో విధులు నిర్వహిస్తుండగా మంగళవారం ఆయన నివాసంలో కలిసి గురుచరణ్-బాలమణి దంపతులను శాలువాతో సత్కరించారు. రామాగౌడ్ మాట్లాడుతూ.. మాతృభూమికి సేవ చేసే అదృష్టం కొందరికే దక్కుతుందన్నారు. దేశానికి గురుచరణ్ సేవలు అభినందనీయమని కొనియాడారు.



# చిన్నమిడిసిలేరు ప్రాథమిక పాఠశాలలో పభుత్వ నోట్ బుక్స్ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎంపీపీఎస్ చిన్నమిడిసిలేరు ప్రాథమిక పాఠశాలలో పభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే భాగంలో రాష్ట్రం లోని అన్ని ప్రాథమిక పాఠశాలలోని అందరూ విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ జరిగింది.ప్రభుత్వం వారు ఉచితం గా పంపిణీ చేసే,ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత యూనిఫాం కు తోడ్పాటు గా ఈ సంవత్సరం నుంచి ఉచిత నోట్ బుక్స్ పంపిణీ మొదలుపెట్టడం జరిగింది. తరగతి వారిగా 1.వ తరగతి.3నోట్స్ 2 వ తరగతి3నోట్స్.3 వ తరగతి4 నోట్స్.4వ తరగతి5నోట్స్.5వ తరగతి 6నోట్స్ లు పంపిణీ చేయుట జరిగింది.ఈ సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్ఎస్. రవికుమార్. సిబ్బంది కే.రజిని.కే.చంద్రకళ.పి.వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



జై కేసారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి పోలోజు శంకరచారి తండ్రి బ్రహ్మచారి అనారోగ్య వల్ల మరణించారు కావున వాళ్ళ భార్య పోలోజు వినోదా కి రాజీవ్ ట్రస్ట్ వారు15000 పదివెను వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి ఎండీ కయ్యం మరియు నల్ల నరసింహా, రాజీవ్ ట్రస్ట్ ఉప అధ్యక్షుడు అంజి రెడ్డి,,గ్రామ శాఖ అధ్యక్షుడు డిల్లీ శేఖర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కోర్వారి సైదులు మాజీ మండల యూత్ అధ్యక్షుడు మాడగొని శేఖర్,మాజీ ఉప సర్పంచ్ బండమీద యమునా యాదగిరీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలోజు బిక్షమాచారి తాటి అమర్, కాసులబాధ కిష్టయ్య,కంచర్ల జంగయ్య,నిమ్మల నాగరాజు నూనె గోవర్ధన్,మైలారం రాజు, పోలోజు రాజు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా పథకం ద్వారా గత 15 రోజుల్లో...

244 కోట్లు రైతుల ఖాతాల్లోకి 1.64 లక్షల మంది రైతులకు లబ్ధి,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 24( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు పెద్దపీట వేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక రైతు భరోసా పథకం గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలపరిచే దిశగా కొనసాగు ఉందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తూ, జిల్లాలో భూమి కలిగిన 1,64,436 మంది రైతుల ఖాతాల్లో ?244,33,53,209 నిధులు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 1,83,830 మంది రైతులు ఉండగా,198 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతుల బ్యాంకు వివరాలను రైతు భరోసా పోర్టల్లో నమోదు చేయడంతో, నిధుల విడుదల సజావుగా జరిగిందని చెప్పారు.మిగతా అర్హులైన రైతులకు కూడా త్వరలోనే వారి భూస్థితిని బట్టి నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. పంటల సాగు ప్రారంభానికి ముందే నిధులు విడుదల చేయడం వల్ల రైతులు పెట్టుబడి ఒత్తిడిలోనుంచి బయటపడుతున్నారని,ఇది పంటల ఉత్పాదకత పెంపుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు.రైతు భరోసా నిధులు ముందస్తుగా లభించడంపై రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండటం గర్వకారణమని కలెక్టర్ అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ఈ తరహా పథకాలు రైతుల జీవితాల్లో భరోసా నింపుతున్నాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

# అక్రమ మద్యంపై అధికారుల నిర్లక్ష్యం ?

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 24 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలం లో అక్రమ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ముఖ్యంగా చుంచుపల్లి మండలంలోని రామవరం, త్రీ ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప వంటి గ్రామాలు అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డాగా మారాయి. బెల్ట్ షాపుల పేరుతో మద్యం మాఫియా యథేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నా, అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.లైసెన్స్ పొంది వైన్ షాపులు నడుపుతున్న వారికి ప్రభుత్వం నిర్దిష్ట సమయాలను కేటాయించింది. ఉదయం నుంచి రాత్రి వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలి. కానీ ఈ బెల్ట్ షాపులకు ఎలాంటి సమయ నిబంధనలు లేవు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచే మద్యం అమ్మకాలు ప్రారంభమై, అర్ధరాత్రి దాటినా కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, కొన్నిచోట్ల పాఠశాలలకు కూతవేటు దూరంలోనే ఈ బెల్ట్ షాపులు నడుస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా ప్రజలు భావిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా, నిరాటంకంగా సాగుతున్న ఈ అక్రమ మద్యం దందా వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. మద్యం మత్తుకు బానిసై అనేకమంది యువకులు వ్యసనాలకు లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. వైన్ షాపుల మాదిరిగానే బెల్ట్ షాపులు అట్టహాసంగా నడుస్తున్నా, వాటిని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.అధికారులు తమ బాధ్యతలను విస్మరించి, అక్రమ మద్యం దందాను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు తీవ్రతరం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి, ఈ అక్రమ మద్యం బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడటమే కాకుండా, ప్రజా భద్రతకు కూడా పెనుముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, అక్రమ మద్యం దందాను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడిపిస్తున్న వ్యాపార కేంద్రాల పై చర్యలు తీసుకోండి.

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ సర్కిల్ లోని అనేక ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కేంద్రాలను నడిపిస్తూ అక్రమ వ్యాపారం చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని టాక్స్ లు కూడా లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రభుత్వ అందయానికి గండి కొడుతూ ప్రజల వద్ద అధిక ధరలకు అమ్ముతున్నారని కావున అలాంటి వ్యాపార కేంద్రాలను మూసి వెయ్యాలని,అలాగే షాప్ లను రోడ్డుపై వరకు షెడ్డులు వెయ్యడం వల్ల రోడ్డు పైన పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఏర్పడుతుందని అలాంటి వాటిని వెంటనే తొలగించాలని నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహా కు వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన డీసీ ఇలాంటివి తమ దృష్టిలో ఉన్నాయని అలాంటివాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్, సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి, కనకయ్య, ప్రభాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 25 జూన్ 2025



# బాధితురాలి కుటుంబానికి ఎల్ఓసి అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 24:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, నవాబ్ పేట గ్రామానికి చెందిన మమత అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటుంది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన 1,75,000 రూపాయల ఎల్ఓసిని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి,మమత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడం కోసం సీఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులకు గ్లాసులు ప్లేట్లు వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర మండలం అంబారుపేట ప్రాథమికొన్నత పాఠశాలకు భోజనం ప్లేట్లు, గ్లాసులు వితరణ చేసిన దంతాల శ్రీనివాసరావు, సునీత దంపతులు అంబారుపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామస్తులు దంతాల శ్రీనివాసరావు సునీత దంపతుల కుమారుడైన దేవ ఉమేష్ జన్మదినం సందర్భంగా 3500 రూపాయలు విలువ గల ప్లేట్లు, గ్లాసులు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల ఏ ఏ పీ చైర్ పర్సన్ దంతాల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోతినేని రాజేష్ ఉపాధ్యాయినీలుమహమ్మద్ చాంద్ బేగందుద్దుకూరి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థులు రాబోయే స్థానిక ఎలక్షన్లో పోటీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మునుగోడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిబడుగు లక్ష్మయ్య గారితో రాబోయే స్థానిక ఎలక్షన్ల సమావేశం గురించి హైదరాబాదులో కలిసి వారితో మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్, మర్రిగూడ మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, మునుగోడు నియోజకవర్గంలో ఏడు మండలాల రాబోయే స్థానిక ఎలక్షన్ల గురించి చర్చించి ప్రతి గ్రామాన పోటీ చేసి అత్యధిక మెజార్టీతో టిడిపి అభ్యర్థులుకైవసం చేసుకోవడం ఖాయమని ఒక ప్రకటనలో తెలిపారు.



# విద్యార్థుల బస్సు సౌకర్యార్థం చెట్లపొదలు తొలగింపు.

మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి సహకారంతో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 24 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతాన్ పల్లి నుండి గుండ్లపల్లి, పోతులబొగుడ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లు పొదలు మూసుకోపోవడంతో ఆర్టీసీ బస్సు వాళ్లు చెట్లు పొదలు తొలగించే వరకు రామని చెప్పారు. పాఠశాల పిల్లలకు, పెద్దలకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు పొదలు మూసుకో పోవడంతో ఆక్సిడెంట్లు మరియు కోతులు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కొంతాన్ పల్లి పాఠశాలలో చదువుకునే ఆ గ్రామాలకు చెందిన పిల్లలకు చాలా ఇబ్బంది అవుతుందని వాళ్ల తల్లిదండ్రులకు చెప్పడంతో శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి కి చెప్పడంతో సొంత నిధుల నుండి15,000 వేల రూపాయలుతో వారి కోరిక మేరకు జేసీబీతో రోడ్డుకు ఈరువైపులా చెట్లను పొదలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభూతి రాజు, పెంజర్ల నరసింహ మస్కూరి కుమార్, బోల నరసింహ,బోల రాజు, మస్కూరి మల్లేష్, మస్కూరి గోపాల్ మస్కూరి శకుంతల,ఎల్కంటి రాజు, బొల్ల మహేష్, కొంతన్ పల్లి ఆకుల నరేష్,సాకలి శ్రీను కలసి జెసిపి తెప్పించి రోడ్డు ఈరువైపులా చెట్లను పొదలను తొలగించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# "డ్రగ్స్‌కు నో చెప్పండి సమాజాన్ని కాపాడండి"

టూ టౌన్ సీఐ ప్రతాప్ పిలుపు ప్రజా గొంతుక న్యూస్ జూన్ 24, /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(రామవరం) "డ్రగ్స్ అనేది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్స్‌కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి, బాధ్యతగా వ్యవహరించాలి" అని టూ టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు మంగళవారం కొత్తగూడెం పాలిటెక్నిక్ కళాశాలలో టూ టౌన్ పోలీసులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.డ్రగ్స్ బారిన పడి యువత తమ మేధోశక్తిని వృథా చేసుకోకూడదని సీఐ ప్రతాప్ ఉద్ఘాటించారు. కేవలం ఒక్కసారి వాడినా డ్రగ్స్ వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని నేటి యువత సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా భావిస్తోందని, దీని ద్వారా విలువైన జీవితాలను కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.మాదక ద్రవ్యాలు కేవలం వ్యక్తిగత జీవితాలనే కాకుండా, సమాజంలో నేరాలకు కూడా కారణమవుతున్నాయని సీఐ ప్రతాప్ వివరించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను సీఐ కోరారు. డ్రగ్స్ నిర్మూలనకు సమాజం మొత్తం కలిసి రావాలని పిలుపునిచ్చారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, టూ టౌన్ పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించబడింది.




# రాష్ట్రస్థాయి రింగ్ బాల్ పోటీల్లో మొగుళ్ళపల్లి స్కూల్ విద్యార్థులు ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ భూపాలపల్లి జిల్లా

మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయికి వచ్చేనెల జులాయి 18 19 తేదీలలో హైదరాబాదులో జరగనున్న ఎనిమిదవ రింగ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్య వహించబోతున్నారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు విజయ పాల్ రెడ్డి తెలియజేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడలకు కూడా రాణించాలని జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఎంపికైన విద్యార్థులను వరుణ కేతక్క రక్షిత శ్రీ నాగ చైత్ర హర్షిత్ కుమార్ కార్తీక్ పరమేష్ చరణ్ ఈ సందర్భంగా అభినందించినారు

# కాంగ్రెస్ ఆశాలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి:

సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ.
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూర్. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు.

చండూరు మండల కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ టి. సంధ్య బ్లెస్సి కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై 10 కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18 వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకత్వం లో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నాతా అధికారులకు ,ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు.

ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది.కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుంది, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే పోరాటాలలో ఆశాలు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ లు ఎస్. విజయ్ కుమారి, ఎన్. ఝాన్సీ మేడం, రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జ్యోతి, పద్మ, సుమలత, రాణి,మాధవి, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# చదువుకున్నపాఠశాలకు ఎంతచేసినా తక్కువే.

పాఠశాలకు ఓవర్ హెడ్ ట్యాంక్, ట్యాబ్ సౌకర్యం కల్పించిన 2008-2009 పూర్వపు విద్యార్థులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా పరిధిలోని ఎర్రవల్లి మండలంధర్మవరంగ్రామజిల్లాపరిషత్,ఉన్నత పాఠశాల 2008 -2009 ఎస్.ఎస్.సి.బ్యాచ్,పూర్వపువిద్యార్థులురూ10,000/- వేల రూపాయల ఖర్చుతోవిద్యార్థులమంచినీటి,సౌకర్యంకొరకుహ్యాండ్వాష్,ఓవర్,హెడ్ ట్యాంక్,ట్యాబ్ సౌకర్యం కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులుప్యాట్ల.లక్ష్మీరెడ్డిఒకప్రకటనలో తెలిపారు.

2008- 2009 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకుఉపయోగపడే చిన్న చిరు సహాయం చేద్దామని అనుకున్న తక్షణమే మా బ్యాచ్ కు చెందినవారందరంకలిసి తమ పాఠశాలకువాటర్ ట్యాంక్,తోపాటుట్యాబులను సమర్పించినట్లు, అందుకుమాకుసంతోషంగా ఉందని, మేము చదువుకున్నపాఠశాలకు ఎంత చేసిన తక్కువే అనిఈసందర్భంగాపూర్వపువిద్యార్థులుఅన్నారు.అందుకు స్పందించిన పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,పూర్వపువిద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గండీడ్, జూన్ 24 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని పెద్దవార్వాల్ గ్రామానికి చెందిన పల్లె రాములమ్మ అనారోగ్య కారణంగా చనిపోవడంతో ఆమె ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిగంబర్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, వీరన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, పల్లె రాములమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఆమె అత్తమ్మ,పల్లె నర్సమ్మ కు 15000 (పదిహేను వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ, గ్రామంలో ఆర్థిక పరిస్థితి బాగాలేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి, అటువంటి కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా మేము వెన్నంటే ఉండి మాకు తోచినంత ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో సాలార్ నగర్ యాదన్న చిన్న వార్వల్ కొండమోని పవన్, పల్లె నర్సింలు టీచర్, పల్లె వెంకటయ్య, పల్లె నర్సింలు, పల్లె శ్రీనివాస్ వార్డ్ నెంబర్, జోగు నర్సింలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం మరియు డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




తెలంగాణ ప్రభుత్వం రైతులకు గత తొమ్మిది రోజుల నుండి దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా నిధులను జమ చేస్తూ పూర్తి చేసిన సందర్భంగా మధిర రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాబినెట్ బృందంతో కలిసి రైతులతో నేరుగా మాట్లాడే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాజీ శివాలయం కమిటీ అధ్యక్షులు పాటిబండ్ల సత్యంబాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ వేమిరెడ్డి అనురాధ షన్ను కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మాజీ సర్పంచ్లు కర్నాటి రామారావు బొమ్మకంటి హరిబాబు మైదావరపు శ్రీలక్ష్మి గోపాలరావు గుండా వీరారెడ్డి జాన్ బాషా ఫారుక్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన త్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత ఐక్యవేదిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



వలిగొండ,చౌటుప్పల్ మండల ప్రాంత ట్రిపులార్ భూ నిర్వాసిత రైతులకు ఇచ్చిన నోటీసులు మరియు భువనగిరి మండల ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత రైతు సమస్యల గురించి ట్రిపుల్ ఆర్ భూనిర్వాసిత ఐక్యవేదిక(ఉత్తర భాగం) మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ని కలిసి భూములు కోల్పోయిన రైతులు సచ్చి బతుకుతున్న శవాలతో సమానమని,గత రెండు సంవత్సరాల నుండి ట్రిపుల్ ఆర్ రైతుల సమస్యల సమస్యల పైన చౌటుప్పల ఆర్డిఓ,భువనగిరి ఆర్డీవోలకు పలు సార్లు వినతి పత్రాలు సమర్పించినా వారి నుంచి రైతులకు ఎలాంటి సహకారం లభించకపోగా ఎకరానికి 9-11 లక్షలు పరిహారం ఇస్తామని నోటీసులు పంపించారని,కార్పొరేట్ కంపెనీల కోసం, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం,కమీషన్ల కోసం చేస్తున్న ఈ ట్రిపులార్ రోడ్డు కోరకు వేలాది మంది రైతులను మోసం చేసి ఎకరానికి కనీసం 3-5 కోట్లు బహిరంగ మార్కెట్ పలుకుతున్నప్పటికిని రైతులకి 9 నుంచి 11 లక్షలు పరిహారం ఇస్తామంటే మా భూములను ఇవ్వమనీ,గత రెండు సంవత్సరాల నుంచి రెవెన్యూ అధికారుల నుంచి వస్తున్న నోటీసులు మరియు త్రిపులార్లో తమ భూములు పోతున్నాయన్న భయంతోటి చాలా మంది రైతులు గుండెపోటుతో మరణించడం జరిగిందనీ,అయినా మీకు,రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పైన కనికరం లేని పరిస్థితి ఉందని చెప్పారు.గతంలో ఎమ్మెల్యే,ఎంపీ ఎలక్షన్ల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యంగా ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రియాంక గాంధీ చే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ట్రిపుల్ ఆర్ రైతులకు న్యాయం చేస్తానని అలైన్మెంట్ ని 60 కిలోమీటర్ల పై భాగానికి మారుస్తామని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత ముఖం చాటేస్తున్న పరిస్థితి.దక్షిణ భాగాన ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల పై దూరం తీసుకొని ఉత్తరభాగాన 28 కిలోమీటర్లకు ఏ రాజకీయ నాయకుడికి స్వలాభం కొరకు కుదించారని రైతులు నిర్వహిస్తున్నారు.దీనికి రైతులు రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆలోచన చేయాలని అన్నారు. చౌటుప్పల,వలిగొండ,భువనగిరి-రాయగిరి రూరల్ మరియు మున్సిపాలిటీ ప్రాంతాలను, హెచ్ఎండి ప్రాంతాలను విడదీస్తున్న తప్పులతో కూడిన నార్త్ సైడ్ ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ని ఓ ఆర్ ఆర్ నుండి 28 కెఎమ్ కు బదులుగా 40 కిలోమీటర్లకు మార్చలేము అనుకున్నప్పుడు క్రింది డిమాండ్లను పరిగణలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మనవి.1.భూమికి బదులుగా భూమి ఇవ్వాలి.2.ఎచ్ ఎం డి ఏ పరిధిలో ప్రతి భూ నిర్వాసిత రైతుకి 2000 గజాల ప్లాట్ ను కేటాయిస్తూ కాంపెన్సేషన్ బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం ఒక ఎకరాకు 3o5 కోట్లు ఏరియాను బట్టి ఇవ్వాలి. 3.ట్రిపుల్ ఆర్ లో భూములు తో పాటు తమ ఉపాధిని కోల్పోతున్న భూనిర్వాసిత రైతు ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి .4.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వలన జరుగు అభివృద్ధిలో భూములు కోల్పోతున్న రైతులకు 10 శాతం భాగస్వాములు చేయాలని కోరుతూ లేనియెడల ట్రిపుల్ ఆర్ రోడ్ వద్దని పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి,దబ్బేటి రాములు గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,అవిశెట్టి పాండు యాదవ్,జాల వెంకటేష్ యాదవ్,బోర్రం ప్రకాష్ రెడ్డి, బోరింగ్ నర్సిరెడ్డి,బొమ్మిరెడ్డి ఉపేందర్రెడ్డి,సందగళ్ళ మల్లేష్ గౌడ్,గజ్వేల్ జోసెఫ్,జాల జంగయ్య యాదవ్ ,జాల శ్రీశైలం యాదవ్,జాల నరసింహ యాదవ్,జాల అంజయ్య యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, గజ్వేల్ బాల మల్లయ్య,కార్తీక్, మల్లేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాలియా పురపాలక సంఘంలో మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హాలియా :నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:24




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా హాలియా పురపాలక సంఘంలో మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి, టిఎంసి పద్మ మరియు మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ కాదు...పండగ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




రైతు భరోసా విజయోత్సవ సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ ఆధ్వర్యంలో రైతు విజయోత్సవ సంబరాలు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాలో విడుదల చేసిన శుభ సందర్భన్నీ పురస్కరించుకుని మండలంలోని రైతులు మరియు పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం రైతులందరు ప్రజా ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తంచేశారు, ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ కేవలం18 నేలలో రైతు రుణమాఫీ రైతు భరోసా రైతు బోనస్లు అందించిన ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని వారు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ షేక్ షన్ను ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు మైలవరపు, శ్రీ లక్ష్మి స్వాతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చి రామయ్య, జహంగీర్, పత్తిపరపు సంగయ్య, ముప్వ వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ బుల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, కోట డేవిడ్, సంపసాల రామకృష్ణ షేక్ జాకీర్ నూర్ మొహమ్మద్, ఆదూరి శీను ఎండి రహీం మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 25 జూన్ 2025

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్






మంచిర్యాల మంగళవారం జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాదక ద్రవ్యాల వల్లే కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారుమేము డ్రగ్స్ తీసుకోము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్ధాల గురించి వారికి వివరిస్తాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, భీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ విజయశాంతికి జన్మదిన శుభాకాంక్షలుతెలిపినఅడుపమహేష్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదినం సందర్భంగా ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ చారవాణి ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యమ కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు.

## రైతువేదికలోరైతుభరోసాసంబరాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం.
మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో,
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 24:



రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ధన్యవాదాలు తెలుపుతూ శివంపేట మండలం, దొంతి గ్రామంలోని రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు మరియు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శివంపేట పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఏఈఓ భువనేశ్వరి , పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం రావు,భాస్కర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## గండీడ్ మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు

గండీడ్ జూన్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వానకాలం పంట పెట్టుబడి కోసం 9 రోజులలో 9000 కోట్ల రూపాయలతో రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి గండీడ్ మండల కేంద్రంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,తిరుపతయ్య,భగవంతు రెడ్డి, కృష్ణయ్య,దుర్గా నాయక్, బసయ్య,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

## హామీలు అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు

సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
వలిగొండ జూన్ 24. ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఝార?ండ్ రాష్ట్రంలో ఉద్యమకారులను గౌరవించినట్లుగానే మన రాష్ట్రంలో హామీలను అమలు చేసి నెలకు 25వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే మిగతా రాయితిలు కల్పించి ఉద్యమకారులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

## ప్రతి ప్రైవేట్ స్కూల్,కార్పొరేట్ స్కూళ్లను మండల విద్యాశాఖ అధికారి సందర్శించాలి.

డివైఎఫ్ఐ డిమాండ్. ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూల్, కార్పొరేట్ స్కూల్ పై చర్య తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత సీట్లు ఇవ్వాలని హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో అధిక ఫీజులు నియంత్రణ,ప్రైవేట్ స్కూల్లో పాఠ్యపుస్తకాల అమ్మరాదని అర్హత కలిగిన టీచర్స్ నియమించాలని స్కూల్ బయట ఫీజుల గురించి నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలని ఫిట్నెస్ కలిగిన బస్సులో నడిపించాలని అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ ఉండాలన్నారు. ల్యాబ్స్ లైబ్రరీ గ్రౌండ్, టాయిలెట్ సరిపడా తరగతి గదులు కనీస మౌలిక వసతులు లేవన్నారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో స్కూల్ బయట ఒక రూమ్ తీసుకోని దాంట్లో పెట్టి బుక్స్ డ్రెస్సులు విక్రయలు జరుపుతున్నారని కొత్తగా స్కూల్ లో అడ్మిషన్ కి వచ్చిన విద్యార్థుల నుండి వేల రూపాయలు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నారని స్కూల్ యూనిఫామ్, షూస్, టై, ఐడి కార్డు పేరుతో కూడా డబ్బులు దండుకుంటున్నారు కావున ఒకసారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అధిక ఫీజులా దందా ఆపాలని మండల విద్యాశాఖ అధికారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అర్హత లేని ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు లేకపోతే డి వై ఎఫ్ ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు రామాల అనిల్, టౌన్ కమిటీ సభ్యులు రాజేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పాపిరెడ్డిగూడకు నూతన శకం లైబ్రరీ
## భవన స్లాబ్ పనులకు శ్రీకారం

గ్రామీణ విద్యార్థులకు విజ్ఞాన ద్వారం ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నిర్మాణం విద్యాభివృద్ధే లక్ష్యంగా సౌకర్యాల కల్పన : విశాల్ శ్రవణ్ రెడ్డి పాపిరెడ్డిగూడ, జూన్ 24 (ప్రజా గొంతుక ప్రతినిధి):



పాపిరెడ్డిగూడ గ్రామ అభివృద్ధిలో మరో అడుగు ముందుకు వేసింది. గ్రామంలో నిర్మించబోతున్న గ్రంథాలయం (లైబ్రరీ) భవనానికి సోమవారం స్లాబ్ వేసే పనులకు శుభారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ విశాల్ శ్రవణ్ రెడ్డి, భవనం పైకప్పు (స్లాబ్) పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ %-%విద్య అభివృద్ధి కోసం లైబ్రరీ నిర్మాణం అనేది ఎంతో చక్కటి పరిగణన. గ్రామీణ విద్యార్థులు, యువత విజ్ఞానం వైపు అడుగులు వేయాలంటే ఇలాంటి వనరులు అవసరం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి దిశగా తీసుకున్న చర్యలే ఇవి" అన్నారు. "గ్రామం ప్రతిఒక్కరికి ఉపయోగపడేలా ఈ భవనం త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేచేందుకు సహకరిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య, కాంగ్రెస్ మండల మహిళాధ్యక్షురాలు రాణి, శ్రవణ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శంకరయ్య, కుమ్మరి శ్రీను, బాలరాజు, ప్రాథమిక, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా విద్యా రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్మాణం జరుగుతోందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే లైబ్రరీ ప్రజల వినియోగానికి అందుబాటులోకి రానుందని నిర్వాహకులు తెలిపారు.

# వరంగల్ కొత్తవాడ చేనేత కార్మికుల గృహాలను
## పరిశీలించిన అధ్యాపకులు, విద్యార్థులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రాఫ్ట్ అండ్ డిజైన్ విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రొఫెసర్ బేస్సీ సెసిల్ పర్యవేక్షణలో జైపూర్ నుండి విచ్చేసి కొత్తవాడలోని చేనేత కార్మికుల గృహాలను సందర్శించి పని చేసే ప్రక్రియను డాక్యుమెంట్ చేసి,నేత కార్మికులతో మాట్లాడారు. తెలంగాణ క్రాఫ్ట్ కౌన్సిల్ వారి సహకారం తో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని చేతి వృత్తులకు సంబంధించి అన్ని ఉత్పత్తులను డాక్యుమెంట్ చెయ్యడానికి పూనుకున్నారు. తెలంగాణ క్రాఫ్ట్ కౌన్సిల్ కళాకారులు మరియు చేతివృత్తుల సంఘాలతో సన్నిహితంగా పనిచేస్తోంది. కానీ సంవత్సరాలు గడిచేకొద్దీ పాత తరం కళాకారులు మరియు నేత కార్మికులు వివిధ కారణాల వల్ల తమ నైపుణ్యాన్ని తదుపరి తరానికి అందించలేకపోయారు. ఈ సవాలును ఎదుర్కోవడానికి మరియు మా లక్ష్యాన్ని కొనసాగించడానికి సీసీటీ ఈ డాక్యుమెంటేషన్ ప్రాజెక్టును నడుపుతోంది. వెహబ్,డి ఆర్ డి ఎ,సెర్ప్ మరియు స్థానిక సహకార సంఘాల అధికారులు కూడా బృందంతో పాటు వచ్చారు. సర్వే బృందానికి శ్రీ చిప్పా వెంకటేశ్వర్లు నేత టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేతృత్వం వహించి దగ్గర ఉండి వివిధ స్థాయిల్లో మగ్గానికి సంబంధించిన పనులు డాక్యూమెంట్ చేయించడం జరిగింది. జిల్లా రూరల్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారులు భవాని,అశోక్,డాలియా పాల్గొన్నారు.

# స్కూలపై ఫిర్యాదు

" స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐపీస్ ఛాంబర్లో సిఎస్ కు పిర్యాదు చేసిన నలపరాజు రమేష్ బిఆర్ఎస్వీమునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండానే ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. బహుళ అంతస్తుల భవనాలలో ఎర్పాటు చేశారు. పాఠశాలలు గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాలలు నడుపుతు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అదే విధంగా పాఠశాలలకు ఇప్పటి వరకు కనీసం ఓపెనింగ్ పరిమిషన్లు సైతం తీసుకోలేదు. ఇదే విషయంపై ఇప్పటి వరకు పలుమార్లు అధికారులకు పిర్యాదులు సైతం చెయ్యడం జరిగింది అయినప్పటికీ అధికారులు గాని ఆయ పాఠశాలల యాజమాన్యాలు గాని కనీసం స్పందించటం లేదు. ఈ పాఠశాలలకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నాకే నడిపించాల్సి ఉన్నప్పటికీ ఆయ యాజమాన్యాలు కాసుల కోసం కకుర్తితో నిబంధనలను పాటించకుండానే పాఠశాలలను నడుపుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. కావున ఇట్టి విషయాన్ని పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి పైన పేర్కొనబడిన పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆయ పాఠశాలలను సీజ్ చెయ్యాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బిఆరెస్ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి తదితరలున్నారు.

# మహమ్మదాబాద్ లో రైతు
## భరోసా సంబరాలు

సీఎం రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించిన రైతులు
మహమ్మదాబాద్ జూన్ 24 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా రైతు భరోసా అందించిందని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కి పరిగిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కి ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల రైతులు అన్నారు, రైతు భరోసా అందిన సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర సీఎం, ఏ రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం,నారాయణ,గిరిధర్ రెడ్డి, సునీల్ నాయక్ ,మాట్లాడుతూ, తొమ్మిది రోజులలో రాష్ట్రంలోని రైతులందరికీ 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా అందించారని అన్నారు,వికారాబాద్ జిల్లా రైతులందరికీ 318 కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కి ప్రజా పాలన తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు,రైతు భరోసా పొందిన ప్రతి గ్రామంలోని రైతుల మొహంలో ఆనందం చూస్తున్నామని అన్నారు, కాంగ్రెస్ అంటేనే కరెంట్, కాంగ్రెస్ అంటేనే రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, అభయ హస్తం, అందిస్తుందని, అన్నారు, ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఏవో నరేందర్,అనంతయ్య గుప్తా,ఈసా బ్రాస్రావి,మోహన్ నాయక్, లక్ష్మీకాంత్ రెడ్డి,నరసింహారెడ్డి, కేశవులు,వెంకటరాములు, శ్రీనివాస్ నాయక్, మధు,ఏ నర్సింహారెడ్డి, మధుయాదవ్ శివ,శశిధర్,రెడ్డి,నరేష్, రాజకుమార్, మరియు గిరిజన రైతులు మహిళా రైతులు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు,



# శ్రీ కాలనీలో క్యాచ్ అప్
## క్యాంప్ సందర్శించిన డీఐఓ డాక్టర్ కౌశిక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



వినాయకనగర్ యూపీఎస్సీ పరిధిలోని శ్రీ కాలనీలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక టీకాల కార్యక్రమం (స్పెషల్ ఇమ్యూనైజేషన్ క్యాచ్ అప్ క్యాంప్) ను డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ (డీఐఓ) డాక్టర్ కౌశిక్ అకస్మాత్తుగా తనిఖీ చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాంప్లో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలు, టీకాల నిల్వలు, రికార్డుల నిర్వహణను సమీక్షించారు. సిబ్బంది హాజరును, చిన్న పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల నాణ్యతను పరిశీలిస్తూ వారి పని తీరుపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో పరిశుభ్రత, ఔషధాల నిల్వ, రోగుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన డాక్టర్ కౌశిక్, ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. తనిఖీ అనంతరం అవసరమైన మార్గదర్శకాలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ జానకమ్మ, వినాయకనగర్ ఏఎన్ఎం వి.మంగ, ఆశ వర్కర్లు ఝాన్సీ, స్వరూప, సరిత, యాకలక్ష్మి, జ్యోతి, స్థానిక మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కప్పల రాజేష్ ను ఆసుపత్రికి
## వెళ్లి పరామర్శించిన కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తుంగతుర్తి నియోజకవర్గం లో అక్రమ మట్టి దందాను ప్రశ్నిస్తున్న యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్ పై అడ్డగూడూరు మండల కేంద్రంలో ఈనెల 21శనివారం రాత్రి దుండగులు దాడి చేశారు. ఈ దాడిలో గాయపడ్డ కప్పల రాజేష్ ను వనస్థలిపురం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దాడి విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళ వారం రోజు ఆసుపత్రికి వెళ్లి కప్పల రాజేష్ ను పరామర్శించారు. రాజేష్ తో పాటు నియోజకవర్గ నాయకులు దాడి జరిగిన తీరు ను రాజగోపాల్ రెడ్డి కి తెలియజేశారు.




# నషముక్తభారత్
## అభియాన్ కార్యక్రమం.

యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 24:

మెదక్ జిల్లా.శివంపేట మండల పరిధిలోని జూనియర్ కళాశాలలో కళాశాల ప్రధానోపాధ్యాయులు,డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో మంగళవారం రోజున పిల్లలకు జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు మారకద్రవ్యాల గురించి అవి ఏ విధంగా అమ్మబడుతాయి. ఏవిధంగా కనబడతాయి వాటిని ఎలా గుర్తించాలో తెలియపరచడం జరిగింది.




చిన్నతనంలోనే మారకద్రవ్యాలు గురించి తెలుసుకోవడం వల్ల ఆరోగ్యం చాలా కాపాడుకోవచ్చు . మరియు సమాజాన్ని కూడా కాపాడవచ్చుఅని తెలిపారు. చిన్నతనం నుండే మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా ఎక్కడైనా అమ్మిన లేదా వాడకంలో ఉన్న వారిని వెంబడి గుర్తించి తెలియపరిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కరుణ శీలామరియు ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు వసుమతి సంతోష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఫిర్దోష్ మెహద, మిషన్ కోఆర్డినేటర్ సంతోషి మరియు కళాశాల సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 25 జూన్ 2025

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన గుండెపంగు రమేష్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు బిఏఎస్ బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందించాలనే దృఢ సంకల్పంతో అన్ని వసతులు కల్పిస్తూ, డ్రా పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తుందని ఇలా ఎంపికైన విద్యార్థులను జిల్లాలోని పలు ప్రైవేట్ స్కూల్స్ ద్వారా ఉచితంగా విద్యను అందిస్తుందని కానీ కోదాడలోని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కు సంబంధించిన పాఠశాలల నిర్వహకులు గత రెండు సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీం పిల్లలకు రావాల్సినటువంటి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదని తద్వారా మేము మీ పిల్లలకు చదువు చెప్పలేమని, పుస్తకాలని ,యూనిఫామ్స్ ఇవ్వలేమని, హాస్టల్ కల్పించలేమని, చెప్పటంతో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. రేక్కాడితే డొక్కాడని నిరుపేద ఎస్సీ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కంటూ ఉన్నత స్థానంలో చూడాలని ఆశపడుతున్నటు వంటి ఈతరణంలో పాఠశాలలో వారికి ఇవ్వాల్సినటువంటి మౌలిక వసతులను, సదుపాయాలు ఇవ్వలేమని చెప్పడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా కన్నీరు మున్నీరు అవుతున్నారని,గత నెల రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లలుఎదుర్కొంటున్న సమస్యల గురించి,వారికి రావలసిన పుస్తకాల గురించి హాస్టల్ వసతి,బస్ ట్రాన్స్పోర్ట్ విషయం గురించి మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దీనికి సంబంధించిన అధికారులతో,స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి త్వరలోనే పేద పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు కుక్కల కృష్ణ, గంధం శ్రీను,కలకొండ సైదులు కుడుముల రాంబాబు,కందుకూరిసురేష్,బ్రహ్మం,బాల సైదులు,కే. ఉపేందర్,ఎన్. శ్రీను, ఆర్. సైదులు,సుధీర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గ్రామ గ్రామాన అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు.
మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో రైతులతో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డికి రైతుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. గతంలో ఎకరాకు 10 వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున సాగు చేసిన ప్రతి వ్యవసాయ భూములకు అందిస్తుందని అన్నారు. ఈ నెల 16 వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించి నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి చేసి రైతుల మొఖలలో కాంగ్రెస్ పార్టీ సంతోషం నిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోపాల్ నాయక్,గిరిజన రైతులు,మహిళా రైతులు,స్థానిక రైతులు,స్వీట్స్ పంచుకొని ఆనందంతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని,ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది,కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు టూ టౌన్ సీఐ ప్రతాప్ కౌన్సిలింగ్

, ప్రజా గొంతుక న్యూస్ జూన్ 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సీఐ ప్రతాప్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాలు సింగరేణి సంస్థతో అనుబంధం కలిగి ఉండటం వల్ల అనేక సంవత్సరాలుగా రౌడీలు, దొంగలకు ఆవాసంగా మారాయి. ఈ నేపథ్యంలో, ఈ ప్రాంతాల రౌడీషీటర్లందరినీ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సీఐ ప్రతాప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని సీఐ ప్రతాప్ రౌడీషీటర్లను ఆదేశించారు. అనవసరమైన కొట్లాటలలో, భూతగాదాల విషయాలలో జోక్యం చేసుకుని గందరగోళం సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాలు సింగరేణి సంస్థకు సమీపంలో ఉండటం వల్ల ఇక్కడ అక్రమ కార్యకలాపాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాల్లో దొంగతనాలు, భూకబ్జాలు, ఇతర నేరాలు జరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. అందుకే ఈ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ ప్రతాప్ తెలిపారు. రౌడీషీటర్ల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటమే తమ లక్ష్యమని, ఇందుకోసం రౌడీషీటర్లు సహకరించాలని సీఐ ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

# బలమైన భవిష్యత్తుకు బాసటగా విద్యా దానం

సుల్తాన్‌పల్లిలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ,చదువే శక్తి%ా% విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్ష మాజీ వార్డు సభ్యుడు కె. వీరచారి ఆధ్వర్యంలో అభినందనీయ సేవా కార్యక్రమం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం
జూన్ 24 (ప్రజా గొంతుక)సుల్తాన్‌పల్లి



విద్యార్థుల అభ్యాసం మరింత మెరుగుపడాలని ఆశిస్తూ, సుల్తాన్‌పల్లి గ్రామంలో ఆదివారం గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. మాజీ వార్డు సభ్యుడు కె. వీరచారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరచారి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలి, ఉన్నత విద్యను సాధించాలి. భవిష్యత్తులో ఈ గ్రామం నుంచి ఐఏఎస్, ఐపీస్ అధికారులు రావాలని ఆశిస్తున్నా. చదువే మార్గం, విద్యే మార్పు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎం. కృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ సార్, చెరుకు దేవేందర్, పి. మహేష్ గౌడ్, ఇక్బాల్, కె. శ్రీకాంత్ యాదవ్, ఎం. శ్రీను, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సంతోషంతో నోట్‌బుక్స్, పెన్నులు స్వీకరించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. గ్రామస్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలా విద్యార్థులను ప్రోత్సహించడం మంచి విషయంలో పెట్టిన మొదటి మెట్టు. ఇది అభినందనీయ చర్య" అని ప్రశంసించారు.

# రైతు భరోసాతో రైతన్నల ఆనందోత్సవాలు.

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో,
ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 24:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. నవీన్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందించడంతో రైతుల ఆనందోత్సవంతో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులందరికీ సాగు యోగ్యమైన భూములు అన్నిటికీ రైతు భరోసా అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు కష్టాలు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య,దావూద్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, మెతుకు మల్లేష్, బాసంపల్లి ప్రభు లింగం,కమ్మరి ఆచారి, కమలయ్య గారి వెంకటేష్, వజ్జ శ్రీను,ఈసారపు రాజా గౌడ్,మియ్యాడి వెంకటేష్, షేక్ అలీ,మ్యాచ పోచయ్య,బొట్టు శ్రీను, సరిగారి హరికృష్ణ, మ్యాస అంజి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రైతు భరోసాతో రైతుల ఆనంద ఉత్సవాలు

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ జూన్ 24 ప్రజా గొంతు ప్రతినిధి.

ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందించడంతో రైతుల ఆనంద ఉత్సవాలతో ఉన్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం.అనిల్ కుమార్ రెడ్డి అన్నారు ఆయన మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ సాగు యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసాందించడంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు కష్టాలు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అందించడం.జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ రమేష్.పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య చెరుకు శివయ్య పలుసం సతీష్ తదితరులు పాల్గొన్నారు

# కక్కిరేణి వెంకన్న పార్ధీవ దేహానికి నివాళులర్పించినచల్లా లక్ష్మీకాంత్

సూర్యాపేట: మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తండ్రి కక్కిరేణి వెంకన్న రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడంతో జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద పార్థివ దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారు రాజా, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, తదితరులు ఉన్నారు



# జర్నలిస్ట్ లదీక్షలు సరైనవే

బిబి ఇచ్చిన ఇండ్లు లాక్కోవడమే కాంగ్రెస్ పనా.... బిబి పాలన రెండేళ్లయిన లక్ష ఇండ్లు ఎక్కడ ..?
పాత్రికేయుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు... బిబి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ :







తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన రిలే దీక్షలు సరైనవే అని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన రెండో రోజు కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఇక్కడ దీక్షలు చేపట్టిన జర్నలిస్టులు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు చేస్తున్న ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఇప్పటికే గూడు లేక పేదరికంలో మగ్గుతున్న అనేకమంది జర్నలిస్టులలో నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడిన విషయం ఆయన గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 150 మంది జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేశామన్నారు. కొన్ని పొరపాట్ల వల్ల కొందరు చెప్పుడు మాటల వల్ల అర్హులైన కొంతమంది జర్నలిస్టులకు ఇల్లు రాని మాట వాస్తవమేనని అన్నారు. ఎక్కడైనా జాబితా తయారు చేసేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 80 శాతం మందికి ఇండ్లు ఇచ్చామని మిగిలినవి 20 శాతం మందికి ఇచ్చే ప్రక్రియలో ఉండగా తమ ప్రభుత్వం అధికారం కోల్పోయింది అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం విలేకరులను ఆదుకోవాల్సింది పోయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను బలవంతంగా తాళాలు వేసి నోటీసులు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇదివరకే పట్టాలు ఇచ్చి కేటాయించిన ఇండ్లను లాక్కొనే అధికారం ఎవరికి లేదని , దీనిపై న్యాయపోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, జిల్లా కలెక్టర్ ఎస్పీకి కలిసి సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేయాలన్నారు. దీక్షల సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులకు మద్దతు పలికారు. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి కీలకంగా వ్యవహరిస్తున్న పాత్రికేయులకు నేటికీని ఇండ్లు రాకపోవడం విడ్డూరమన్నారు. పెట్టుబడిదారుల పనులు రోడ్డు మీద రాకుండానే జరిగిపోతాయి అన్నారు. అదే నిరుపేదల విషయానికొస్తే రోడ్డున వచ్చి ధర్నాలు దీక్షలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. రిటైర్డ్ సెంట్రల్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేసి వెంకటేశ్వర్లు జర్నలిస్టుల దీక్షలకు మద్దతు పలికారు. టి ఎంఆర్పిఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్వీఎస్ గుట్ట సర్వేనెంబర్ 25 లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలం మా తాతదే అని సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టుల కోసం అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పిన మాట ప్రకారం దారాదత్తం చేశామని తెలిపారు . అయితే స్థానికులకు బడుగు బలహీన వర్గాలకు కాకుండా నలగొండ, వరంగల్, నిజాంబాద్ ఇతర జిల్లాల వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి స్థానికులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. దారిద్ర రేఖ దిగువన నియమ నిబంధనలు దాటి ఉన్నత వర్గాలకు చెందిన వారికి ఇండ్లు కేటాయించారని మండిపడ్డారు. జర్నలిస్టులు చేస్తున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు వృత్తిపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ కన్వీనర్ మైత్రి యాదయ్య మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న దీక్ష పేద జర్నలిస్టుల ఇండ్ల సాధన కోసమే అని గుర్తు చేశారు. ఈ విషయంలో మీకు న్యాయం జరిగేలా మేము ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు అభివృద్ధి ఫోరం కన్వీనర్ విశ్వనాథ్ బాండేకర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతుగా ఉంటామని. కాంగ్రెస్ ప్రభుత్వంతో మీ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. న్యాయం జరగకపోతే న్యాయస్థానానికి ఆశ్రయిస్తామన్నారు. పాలకుల వైఖరి మారాలన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్ మాట్లాడుతూ గతంలో కూడా అక్రిడేషన్ కార్డుల విషయంలో 39 రోజులు దీక్ష చేసిన ఘనత ఫెడరేషన్ కు దక్కిందన్నారు. ఇప్పుడు ఇండ్ల కోసం జరుగుతున్న ఉద్యమానికి అన్ని వర్గాలు మద్దతు తెలిపాలి అన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేత సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, మైత్రి యాదయ్య, ఎమ్మార్పీఎస్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, విశ్వనాథ్ బండేకర్ తదితరులు జర్నలిస్టులకు సంఘీభావని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ రఫీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు,మొయిజు , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పసుపుల శ్రీనివాస్ ,జర్నలిస్టులు కటిక రవీందర్, రవీందర్ ,శామ్యూల్ సుందర్ చారి, బాలు, ఎం ఏ అలీమ్, ఎంవి రమణ , ఆర్ కే న్యూస్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రామ్మోహన్, రామకృష్ణ, వేణుగోపాల్ గౌడ్ , ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజసింహుడు , రంగినేని మన్మోహన్, తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసాలో రంగారెడ్డిని పక్కన పెట్టారా..?

రైతు హక్కుల కోసం నిరవధిక దీక్షకు సిద్ధమన్న బీఆర్ఎస్ యువ నాయకుడు పి. కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 24:రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులుగా విడుదల చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. కానీ అదే ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా రైతులను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లొల్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన అన్ని జిల్లాలకు రైతు భరోసా నిధులు జమ చేస్తూ, రంగారెడ్డి జిల్లాలో యాసంగి రైతులకు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇది సామాన్య రైతుని అవమానించడం, తక్కువచూపు చూడడం కాదా? అని ప్రశ్నించిన కార్తీక్ రెడ్డి, “రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రానికి ఆర్థిక వెన్నెముక. ఇక్కడి రైతుల త్యాగాలతో రాష్ట్రానికి ఆదాయ వనరులు లభించాయి. అలాంటి మా జిల్లా రైతులకు నిధులు ఇవ్వకుండా పక్కన పెట్టడం తీవ్రంగా బాధించింది,” అని వ్యాఖ్యానించారు.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని రైతులు వ్యవసాయం చేసేదే నిజం కదా? అని నిలదీశారు. అలాంటి వారిని రైతు భరోసా లభించకపోవడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వం రైతుల మధ్య విభజన కలిగించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.”రేపు సాయంత్రం లోగా రంగారెడ్డి జిల్లా రైతులకు రైతు భరోసా జమ కాకపోతే నేను నిరవధిక నిరాహార దీక్షకు దిగుతాను” అంటూ స్పష్టమైన హెచ్చరిక చేశారు. “ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు %-% మా జిల్లాలోని లక్షలాది మంది రైతుల గుండె దడ” అని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులకు హెచ్చరిక చేస్తూ, వెంటనే రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు హక్కుల కోసం అవసరమైతే పోరాటం తీవ్రంగా ముదురుతుంది అని తెలిపారు.



# ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి

ప్రజగొంతుక జూన్ 24 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి:తన మార్కెట్ ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు చేస్తూ,ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని ప్రజలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నూప భాస్కర్ పిలుపునిచ్చారు.ఇరాన్ పై అమెరిక,ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా మంగళవారం నాడు ములకలపల్లి మండలంలో సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్నం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నూపా భాస్కర్ మాట్లాడుతూ.ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్,పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు.అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు.అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని,గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు.అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు.దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు.ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈ పాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే,కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు.ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.సామ్రాజవాదుల కుట్రలను,భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ నాయకులు మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ మండల నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు నకిరికంటి నాగేశ్వరరావు యర్రగొర్ల రామారావు ఈసం బాబు రావు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు కల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.కే (ఖత్రి) సమాజ్ అధ్యక్షకార్యదర్శులుగా దొండి నందలాల్,శికారి గోపికృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల: కోరుట్ల పట్టణ సోమవంశ సహసర్జున క్షత్రియ సమాజ్ పట్టణ అధ్యక్షుడిగా దొండి నందనాల్,ప్రధాన కార్యదర్శిగా శికారి గోపి కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం ఎస్.ఎస్.కే భవన్ లో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి కి పోటిగా ఎవరులేనందున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ధోండి నందులాల్,ప్రధన కార్యదర్శి గా శికారిగోపి కృష్ణ, కోశాధికారిగా జమామ్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్,నూతనంగా ఎన్నికైన వారికి మాజీ అధ్యక్షుడు గంటేడి ప్రభాకర్,శికారి విజయ్,గంటేడి శ్రీనివాస్, జమాన్ జ్యోతి శ్రీనివాస్, బచ్చవాల సంజీవ్, బాదం పురుషోత్తం,చావ్ల లక్ష్మి నారాయణ,బచ్చల కిషాన్,గంగామోహాన్ లు అభినందనలు తెలిపారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 25 జూన్ 2025



# కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన ప్రముఖులు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి జమ్మికుంట / రాజు యాదవ్

ఇటీవల నూతనంగా హన్మకొండ జిల్లా కాజీపేట ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పింగళి ప్రశాంత్ రెడ్డి నీ జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖులు మంగళవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ గొప్ప మానవతవాదిగా పేరునుందారు. అదే సమయంలో జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం నిత్య జన గణ అనే మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి జమ్మికుంట ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలిపారు.అదేవిదంగా కాజీపేట ఏసీపీగా ,ఈ ప్రాంతానికి కూడా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ గొప్ప ఖ్యాతిని పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నర్సిని కేదారి,ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ అంబాల ప్రభాకర్ (ప్రభు),జగన్.. తదితరులు పాల్గొన్నారు.

# మనువాద సిద్ధాంతాన్నివ్యాప్తి చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన ఉమ్మడి నల్గొండ జిల్లా ఆదివాసి బునియాది కార్యకర్తల శిక్షణా తరగతులు ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 2)సూర్యాపేట:



బిజెపి ఆర్ఎస్ఎస్ లు దేశంలో మనువాద సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అనచివేతకు పాల్పడుతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి సహకారంతో మాజీ ఎంపిపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ అధ్యక్షతన జరుగుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ఆదివాసి బునియాది కార్యకర్తల శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ లు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ప్రజల మధ్య చిచ్చు పెట్టి విభజించే విధానాన్ని అవలంబిస్తున్నాయని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాలను సమానంగా ఆదరిస్తుందని, దళితులకు మైనార్టీలకు ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీలోనే రక్షణ లభిస్తుందని తెలిపారు. ఆదివాసీల భూములను వారికి అప్పగించే విధంగా కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకొని వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతం అని ఇందిరాగాంధీ గరిబి హటావో నినాదంతో పాటుగా భూసంస్కరణ చట్టం తీసుకువచ్చి లక్షలాది ఎకరాలని పేదలకు పంచారని ఆయన అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ఈనాడు దేశాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా నిలబడడటానికి తోడ్పడ్డాయని చెప్పారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో హయాంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టము, భూసేకరణ నియంత్రణ చట్టం లాంటి చట్టాలను తీసుకొని వచ్చి పేదలకు రక్షణ కల్పించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సరే రాజ్యాంగ పరిరక్షణ కోసం పాల్పడుతుందని రాజ్యాంగ పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 4400 కిమీ భారత్ జోడో చేపట్టారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుతూ సామాజిక సమైక్యతను దేశ సమగ్రతను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ జయంతి ని ప్రభుత్వ సెలవుగా గుర్తించిందని, రాష్ట్రంలో నలుగురు ఎస్పీలు ఎస్టీలని, ట్రైకారగ చైర్మన్ తో పాటు కార్యదర్శి కూడా ఎస్టీలని, సింగరేణి ఎండిగా ఎస్టీకి చెందిన వ్యక్తిని నియమించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పరిరక్షణకు కృషి చేస్తుందని కాబట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ బంజారా బిడ్డలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తెలుసుకోవాలని అందుకోసమే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని ఇప్పటికే ఐదు జిల్లాలలో ఈ శిక్షణ పూర్తి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ జై బాపు జై భీమ్ జై జగత్ సిద్ధాంతాలే మనకి ఆధారమని కాంగ్రెస్ పార్టీ భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పార్టీ అని, అహింసా మార్గంలో మహాత్మా గాంధీ స్వతంత్ర సాధనకు కృషి చేశారని రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగ రచనకు అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీని నియమించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ప్రోగ్రామ్ ఇంచార్జి లింగం నాయక్, బాబు నాయక్, నాగేశ్వర్ నాయక్, శ్రీను, మల్లికార్జున్, శివ నాయక్, పలువురు బంజారా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# 27న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం యొక్క హుండీలు తేదీ 27 జూన్ శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు దేవాలయం మండపం నందు లేక్కించుటకు గాను నిర్ణయించినది. కావున ఆసక్తిగల భక్తులు ఇటి కార్యక్రమంలో నందు పాల్గొనవలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు మరియు చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి తెలియజేసినారు.

# బిజెపి మండల నూతన అధ్యక్షునికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా రామాజీపేట గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ ని నియమించగా రామాజీపేట బిజెపి పార్టీ గ్రామ శాఖ తరపున ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ రుక్మాకర్ ఆధ్వర్యంలోడ్రైడే

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రుక్మాకర్ ఆధ్వర్యంలో ములకపాడు సబ్ సెంటర్ పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుక్మాకర్ వారి సిబ్బందితో అచ్యుతాపురం గ్రామాన్ని సందర్శించి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో అధికంగా వచ్చే మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయని, ఈ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ వర్షాకాలంలో వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగునీరుగా ఉపయోగించుకోవాలని, దోమతెరలు విరివిగా వాడాలని, నీటి కుండీలను రెండు మూడు రోజులకు ఒకసారి శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఆర్ఎంపీ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి లేకుండా రక్త పరీక్షా కేంద్రాలు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ గౌడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌనంగా పరిగెత్తడం, సంఘీభావంగా గుర్తుచేసుకోవడం, ప్రతి అడుగు ధైర్యవంతులకు నివాళి .

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) :




తన 50వ పుట్టినరోజున ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా వారికి సంఘీభావంగ తెలిపిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్. మంగళవారం బొటానికల్ గార్డెన్ నందు శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో, ఈ సంవత్సరం నా పుట్టినరోజును సాదాసీదాగా జరుపుకుంటున్నాను అని అన్నారు. ఇది ఉత్సవంగా కాదు %-% మౌనాన్వితమైన ఆవిష్కరణగా, ఇటీవల జరిగిన విషాద సంఘటనల్లో ప్రభావితులైన వారికి గౌరవంగా, ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడి మరియు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా పరుగెత్తడం గొప్పగా ఉందని అన్నారు. మీరు 5%ఖ% పరుగు లేదా నడకలో పాల్గొనడం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం, ప్రజలకు సహాయం చేయడం ద్వారా మీరు నా కోసం చేసే గొప్ప మద్దతు అవుతుందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు,నాయకులు,శ్రేయోభిలాషులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# రైతు భరోసాతో చిరునవ్వులు పూశాయి

కేశంపేట రైతు సంబరాల్లో జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి సీఎంఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం
రైతుల కోసం కృషి చేస్తున్న నాయకత్వానికి కృతజ్ఞతలు




కేశంపేట, జూన్ 24(ప్రజా గొంతుక ప్రతినిధి)రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని, వారిని భరోసా కలిగించే విధంగా ప్రభుత్వం చేస్తున్న పనితీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన రైతు భరోసా వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. "రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా మారింది. ప్రతి రైతు ఇంట్లో వెలుగు నింపేలా రైతు భరోసా పథకం అమలవుతోంది," అని విశాల శ్రవణ్ రెడ్డి అభిప్రాయపడ్డారు."వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ పథకాలు భరోసా ఇస్తున్నాయి. పేద రైతులను అండగా నిలబెట్టి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోంది ఈ ప్రభుత్వం. రైతు హక్కుల పక్షాన నిలిచే నాయకత్వాన్ని అభినందించాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అనసూయమ్మ, గూడ వీరేష్, గుండె రాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు, పలువురు కార్యకర్తలు, ప్రజలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతు భరోసా వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.

# క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) : విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒకప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) :



విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) :

శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాన దాతలను అభినందించారు శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్,నాయకులు రోహిత్ గౌడ్,వివేక్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారని,ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రాఘవరావు,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బాలరాజ్ ముదిరాజ్,నల్లగండ్ల ప్రధాన కార్యాలయం అధ్యక్షులు భీమను ఆదిత్య ముదిరాజ్,నాయకులు మల్లికార్జున్ యాదవ్,బాలకృష్ణ, యాదగిరి, సతీష్,భాస్కర్, జయసాయి,రాజు,శివానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# రైతు వేదికలపై సీఎం రేవంత్ ప్రత్యక్షం

కేశంపేటలో విజృంభించిన రైతు భరోసా సంబరాలు
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సందేశం %-% రైతుల హర్షధ్వానాలు
కేశంపేట, జూన్ 24(ప్రజా గొంతుక ప్రతినిధి):

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన రైతు భరోసా పథకం విజయోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా సందడి చేశాయి. సోమవారం హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించగా, ఆల్వాల్ రైతు వేదిక సహా వివిధ మండలాల్లో వీడియో కాన్ఫరెన్స్‌ల రూపంలో ప్రత్యక్ష ప్రసారం చేశారు.ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష, నేతలు సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆనంద్, అనసూయ, గోపాల్, సుదర్శన్, రూప నాయక్, కిషన్ నాయక్, కృష్ణయ్య తదితరులు పాల్గొని, సీఎం ప్రసంగాన్ని వీడియో ద్వారా ఆలకించారు.రైతు సంక్షేమాన్ని ముఖ్యమైన కర్తవ్యంగా తీసుకున్న ప్రభుత్వానికి ఈ విధంగా గ్రామ స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ విపరీతమైన స్పందన లభించడాన్ని విశిష్టంగా పేర్కొన్నారు. కార్యక్రమం అంతటా రైతుల ఉత్సాహం, సీఎం పట్ల కృతజ్ఞతాభివ్యక్తులు కదలికలుగా మారాయి.

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం!

## రైతు కోసం మన ప్రభుత్వం భరోసా కోసం మన సంకల్పం"

## కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



అల్వాల్ రైతు వేదిక వద్ద రైతుల సంబరాలు ఎఎ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ధ్వజమెత్తిన విమర్శలు

కేశంపేట, జూన్ 24(ప్రజా గొంతుక. రాజమోని రవీందర్ గౌడ్,)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రైతులకు నేరుగా మేలు చేకూరుతోంది. ఈ పథకం అమలులో భాగంగా, రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద మంగళవారం రైతుల ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఈ పథకాన్ని అభినందించారు.,ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ"రైతు కోసం ఏ ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తేనే వ్యవసాయం పండుగ అవుతుంది. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అంటారు%ొ% ఇప్పుడు మేము వరి కొనుగోలు చేసి, ప్రతి గింజకు న్యాయం చేస్తున్నాం. సన్న వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం మాకు గర్వకారణం," అన్నారు.అలాగే"ఎన్నికల సమయంలో వాగ్దానించినట్లే, రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసి, 25 లక్షల మంది రైతులకు ఊరట కలిగించాం. రైతుల బాదరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం. వ్యవసాయాన్ని దండగ అన్న పరిస్థితుల నుంచి పండగగా మార్చాం," అని తెలిపారు."పాత పాలన మురికివాడలా... కేసీఆర్ కుటుంబం మాత్రమే ధనవంతులైందే!"మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ఘాటు విమర్శ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ,"కేసీఆర్ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి, భూములు అమ్ముకుని తమ కుటుంబాలను ధనవంతుల్ని చేసుకున్నారు. హరీష్‌రావు మొయినాబాద్‌లో, కేటీఆర్ జన్వాడలో, కేసీఆర్ గజ్వేల్‌లో ఫామ్‌హౌసులు ఎలా కొనుగోలు చేశారో ప్రజలే అడుగుతున్నారు," అని విమర్శించారు.అలాగే%ొ%"కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారు. కానీ మేము రైతుల కోసం లక్షా నలభై వేల కోట్లు ఖర్చు చేశాం. కేసీఆర్ పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా? రేవంత్ రెడ్డి వచ్చాక 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం," అని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శిరీష, సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆనంద్, అనసూయ, గోపాల్, సుదర్శన్, రూప నాయక్, కిషన్ నాయక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.









RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 25 జూన్ 2025

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం డీసీసీ అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులతో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు.గతంలో ఎకరాకు 10 వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున సాగు చేసిన ప్రతి వ్యవసాయ భూములకు అందిస్తుందని అన్నారు.ఈ నెల 16 వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించి నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి చేసి రైతుల మొఖలలో కాంగ్రెస్ పార్టీ సంతొషం నిపిందని అన్నారు. స్థానిక రైతులు, కార్యకర్తలుస్వీట్స్ పంచుకొని ఆనందంతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, గిద్దల రమేష్, ఆముదాల మల్లారెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, బాలకిషన్, మసూద్, నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నాయకులు పిన్నింటి బాపురెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, పస్తం పోచయ్య, కోక్కలకొండ బాబు, సందెలరాములు, గంగరబోయిన ఐలయ్య, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం...

### కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు..

### గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం అని గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్, చిన్నరామచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి లు అన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పూర్ణ అనిల్ రెడ్డి, సిరిపాటి భీమయ్య లకు అనారోగ్యంతో ఆసుపత్రి బిల్లులకు వేలలో డబ్బులు ఖర్చు కావడంతో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే వారు స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కులను బచ్చన్నపేట మండల కేంద్రంలో వారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నారాయణరెడ్డి, బాపూ రెడ్డి, పస్తంపోశయ్య ,గంగరబోయిన ఐలయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.79 కోట్లతో నాలాల విస్తరణ పనులు: ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ కాలనీలో ఉన్న సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షలతో నల్లగండ్ల చెరువు అలుగు నుండి బిహెచ్ఈఎల్ గ్యాస్ గో డౌన్ నాలా వరకు నాలా విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న %=జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను,%=జజ% బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం, నాలా విస్తరణ నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, %ూచీణూ% విభాగం అధికారులతో కలిసి %ూాజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని, ఒకప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళనతో ఇబ్బందులకు గురయ్యేవారు అని అన్నారు. కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నాలాల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు డీఈ ధీరజ్, ఏఈ నిఖిల్ యుగేందర్, పవన్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన వైస్ ఎంపీపీ

### ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న వైస్ ఎంపీపీ...

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గం ప్రజల ధైర్యం, ఆపదబాంధవుడు, జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి ని శస్త్ర చికిత్స అనంతరం వారి యొక్క యోగక్షేమాలు, బాగోగులు కనుక్కొని త్వరగా కోలుకోని మన మండల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని ఎమ్మెల్యే పల్లాను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి స్వప్నసాగర్ , కొలనుపాక మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి ,జగన్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పెండింగ్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి:



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ ప్రశాంతి, చందానగర్ సర్కిల్ డీసీ మోహన్ రెడ్డి, కూకట్‌పల్లి సర్కిల్ డీసీ గంగాధర్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి %ూాజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, పనులలో వేగం పెంచాలని, సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.



## ఎమ్మెల్యే పల్లా కు పరామర్శ

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి వారిని మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి ,మాజీ ఎంపీపీ కృష్ణంరాజు , మాజీ ఎంపీటీసీల ఫోరం దూడల కనకయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కోనేటి స్వామి పర్వతం మధు ప్రసాద్ నాగిరెడ్డి వెంకట్ రెడ్డి పంజాల శ్రీధర్ గౌడ్ మహమ్మద్ ఆజాం వినయ్ కుమార్ మీసా శ్రీనివాస్ సిద్ధి రాములు గుర్రాల నర్సిరెడ్డి ఐలయ్య షబ్బీర్ కోడూరు శివకుమార్ గూడ సిద్ధారెడ్డి జూకంటి కిష్టయ్య కవ్వం కరుణాకర్ రెడ్డి పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించిన బచ్చన్నపేట మండలం నాయకులు.

## జగదీశ్వర్ గౌడ్ కు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామక పత్రాన్ని...

### అందజేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 24 (ప్రజాగొంతుక) : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామక పత్రాన్ని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతులమీదుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందుకున్నారు.గాంధీ భవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుకి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు పలువురు నాయకులు హాజరయ్యారు.

## రైతు భరోసా విజయోత్సవ సభ రైతు వేదికలో పాల్గొన్న...

### సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని రైతు వేదిక లో మంగళవారం జరిగిన సీఎంగోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్దంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు